క్లుప్తంగా

సుధాకర్‌కు సన్మానం



సుధాకర్‌ను సన్మానిస్తున్న అధికారులు

సింగరేణి(కొత్తగూడెం): కొత్తగూడెం ఏరియా పర్సనల్ డిపార్ట్‌మెంట్‌లో ఏజీఎంగా పనిచేస్తూ సూపర్ బజార్ ఎండీగా బదిలీపై వెళ్తున్న పి.సామ్యూల్ సుధాకర్‌ను శుక్రవారం టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ ఆధ్వర్యంలో ఏరియా అధికారులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కూసన వీరబద్రయ్య, చిలక రాజయ్య, చెరిపెల్లి నాగరాజు, ఎండీ సత్తార్‌పాషa, శనిగరపు కుమార్, సుద్దాల నర్సింగం, కే.నటరాజ్ పాల్గొన్నారు.

3న ఉద్యమకారుల సమావేశం

కొత్తగూడెంఅర్బన్: కొత్తగూడెం పట్టణ 1969 ఉద్యమకారుల సమావేశం ఆదివారం ప్రకాశం స్టేడియం ఎదురుగా గల ఫంక్షన్ హాల్‌లో జరుగనుందని ఆ సంఘం సభ్యులు హరిగోపాల్, మాథ్యుస్‌లు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉద్యమకారులు, అభిమానులు హాజరై విజయవంతం చేయాలని పేర్కొన్నారు.

విద్యార్థికి అభినందన



భవానీ శంకర్‌ను అభినందిస్తున్న అధ్యాపకులు

పాల్వంచ: పాల్వంచకు చెందిన బీటీపీఎస్ ఉద్యోగి ధర్మరాజుల నాగేశ్వరరావు కుమారుడు భవానీ శంకర్ ఇటీవల సీపీ జీఈటీ పీజీ సెట్ ఎంట్రన్స్‌లో జువాలజీలో రాష్ట్ర స్థాయిలో 48వ ర్యాంక్, బయోటెక్నాలజీలో 132 ర్యాంక్ సాధించాడు. ఈ సందర్భంగా శుక్రవారం వివేకవర్ధని కళాశాల చైర్మన్ ఎంవీ చౌదరి, సీఈఓ చైతన్య కృష్ణ, కాకతీయ యూనివర్సిటీ ప్రొఫెసర్లు ఎండీ ముస్తాఫా, కరుణాకర్‌రావు, లక్ష్మారెడ్డి, ఆశీర్వాదం మెమెంటో అందించి అభినందించారు.

'నవత' వెంకటేశ్వరరావు మృతి



పాల్వంచ: పట్టణ ప్రముఖుడు, విద్యావేత్త, కళాకారుల సంఘం, వర్తక సంఘం నాయకుడు నాదెళ్ల వెంకటేశ్వరరావు (78) కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం మృతి చెందారు. ఈయన నవత వెంకటేశ్వరరావుగా పట్టణ ప్రజలకు పరిచితుడు. బీసీఎం రోడ్‌లోని సాయిసుధ నర్సింగ్ హోంలో ఉన్న నివాసగృహంలో పలువురు మృతదేహాన్ని సందర్శించి సంతాపం తెలిపారు. వర్తక సంఘం నిర్మాణంలో కీలక భూమిక పోషించారు. పాల్వంచలో ఏటా గణేష్ నవరాత్రులు, దసరా ఉత్సవాలు, ఉగాది సంబురాలు నిర్వహిస్తూ కళాభిమానాన్ని చాటుకున్నారు. అనేక పాటలు రాసి పుస్తకాన్ని సైతం ఆవిష్కరించారు. సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు ముత్యాల విశ్వనాథం, మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచందర్‌రావు, డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, మంతపురి రాజుగౌడ్, వర్తక సంఘం నాయకులు సంతాపం తెలిపారు.

అటవీశాఖ అభ్యంతరం

సింగిల్ రోడ్డుగా మారిన డబుల్ రోడ్డు

- ఇబ్బంది పడుతున్న ఏజెన్సీ ప్రజలు
- నాలుగేళ్ల క్రితం నిలిచిన పనులు
- మళ్లీ ఇటీవలే ప్రారంభం



కంకర పరిచి ఉన్న పెట్రాంచెలక స్టేజీ - కారేపల్లి తండా రోడ్డు

టేకులపల్లి: అటవీ శాఖ అభ్యంతరం వల్ల నాలుగు మండలాలను అనుసంధానం చేసే రోడ్డు నిర్మాణం నిలిచిపోయింది. టేకులపల్లి మండలం పెట్రాంచెలక స్టేజీ నుంచి ఇల్లెందు మండలం మర్రిగూడెం వరకు మొత్తం 17 కిలోమీటర్లు ఉన్న సింగిల్ రోడ్డుని డబుల్ రోడ్డుగా మార్చేందుకు 2018–19లో నక్సల్స్ ప్రభావిత నిధులు (ఎల్‌డబ్ల్యూఎస్) రూ.14.50 కోట్లు మంజూరయ్యాయి. సింగిల్ రోడ్డును పగులకొట్టి పనులు కూడా ప్రారంభించారు. గ్రామాల పరిధిలో 8 కిలోమీటర్ల వరకు రెండులేన్ల బీటీ రోడ్డు నిర్మాణం నాలుగేళ్ల క్రితమే పూర్తయింది. టేకులపల్లి మండలం పెట్రాంచెలక స్టేజీ నుంచి కారేపల్లితండా వరకు మూడు కిలోమీటర్లు, రామకృష్ణాపురం నుంచి మర్రిగూడెం(ఇల్లెందు మండలం) వరకు ఆరు కిలోమీటర్లు మొత్తం తొమ్మిది కిలోమీటర్ల వరకు అటవీ శాఖ అడ్డుకోవడంతో నిర్మాణ పనులు నిలిచిపోయాయి. రోడ్డు తవ్వి ఉండటం, కంకర పరిచి ఉండటంతో ఈ మార్గంలో ప్రజలు రాకపోకలకు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. వర్షాకాలంలో పరిస్థితి మరింత దారుణం. బురద, దుమ్ముధూళితో ఏజెన్సీ ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఇదే మార్గం ద్వారా ఉన్నతాధికారులు, ఉద్యోగులు, రైతులు, వ్యాపారులు రాకపోకలు సాగిస్తుంటారు. టేకులపల్లి నుంచి ఇల్లెందు, గుండాల, ఆళ్లపల్లి మండలాలకు వెళ్లేందుకు ఈ రోడ్డు ఉపయోగపడుతుంది. నాలుగు మండలాలకు ఎంతో కీలకమైన రహదారి నిర్మాణానికి అటవీ శాఖ అభ్యంతరం చెప్పడం గమనార్హం. రోడ్డు నిర్మాణం వెంటనే చేపట్టాలని వివిధ రాజకీయ పార్టీలు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు ఎమ్మెల్యే ద్వారా ప్రభుత్వం దృష్టికి కూడా తీసుకెళ్లారు.

సింగిల్ రోడ్డుకే అనుమతి...

పెట్రాంచెలకస్టేజీ నుంచి మర్రిగూడెం వరకు 9 కిలోమీటర్ల పరిధి అటవీ ప్రాంతంలో ఉన్నదని రోడ్డు నిర్మాణాన్ని ఫారెస్టు శాఖ అడ్డుకున్న విషయం తెలిసిందే. ప్రజలు, వివి పార్టీల నాయకులు, ఎమ్మెల్యే అభ్యర్థన మేరకు 9 కిలోమీటర్ల వరకు డబుల్ రోడ్ కాకుండా సింగిల్ రోడ్డు నిర్మించుకునేందుకు అనుమతించడం విశేషం. దీంతో ఎట్టకేలకు బీటీ రోడ్డు నిర్మాణం పనులు ప్రారంభించారు. దీంతో ఈ మార్గంలో ప్రయాణించే వారికి, బోడు ప్రాంత వాసులకు ఊరట లభించనుంది.



రోడ్డు నిర్మాణంలో భాగంగా పాత బీటీ రోడ్డును తొలగిస్తున్న దృశ్యం

ఐదు దశాబ్దాలుగా ఎదురు చూపు



పెట్రాంచెలక స్టేజీ నుంచి కారేపల్లి తండా వరకు రోడ్డు తవ్వి వదిలేశారు. ఐదు దశాబ్దాలుగా ఏజెన్సీ ప్రజలు రెండు లేన్ల రోడ్డు కోసం ఎదురు చూస్తున్నారు. తవ్వి వదిలేయడం వల్ల రాకపోకలకు తీవ్ర ఇబ్బందిగా ఉంది. అటవీశాఖ సింగిల్ రోడ్డుకు అనుమతి ఇవ్వడం సరైంది కాదు. ప్రభుత్వం స్పందించి డబుల్ రోడ్డు నిర్మాణానికి కృషి చేయాలి.

– గంగాధర కిశోర్‌కుమార్, బోడు

సింగిల్ రోడ్డుకే అనుమతి..



పెట్రాంచెలక స్టేజీ నుంచి కారేపల్లి తండా వరకు మూడు కిలోమీటర్లు, రామచంద్రునిపేట నుంచి మర్రిగూడెం మీదుగా గుండాల రోడ్డు జంక్షన్ వరకు ఆరు కిలోమీటర్ల రెండు లేన్ల బీటీ రోడ్డుకు అటవీ శాఖ అనుమతించ లేదు. ప్రస్తుతం ఈ మార్గంలో సింగిల్ రోడ్డు నిర్మాణానికి అనుమతి ఇవ్వడంతో నిర్మాణ పనులు ప్రారంభించడం జరిగింది.

– వి.వెంకటేశ్వర్‌రావు, ఆర్‌అండ్‌బీ డీఈ, ఇల్లెందు

బీఆర్‌ఎస్ వాగ్దానాలను నమ్మొద్దు

కొత్తగూడెంరూరల్: బీఆర్‌ఎస్ మోసపూరిత వాగ్దానాలు నమ్మొద్దని ఎన్నికలకు ముందు ప్రజలను మాయ చేసేందుకు కొత్త పథకాలను ప్రకటిస్తున్నారని టీపీసీసీ సభ్యుడు నాగా సీతారాములు, రాష్ట్ర నాయకులు ఊకంటి గోపాల్‌రావు, తూముచౌదరి అన్నారు. శుక్రవారం లక్ష్మీదేవిపల్లి మండలంలో గడప గడపకు కాంగ్రెస్ పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన యూత్ డిక్లరేషన్ హామీలను కరపత్రాల ద్వారా గడప గడపకు వివరిస్తున్నట్లు చెప్పారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే వంట గ్యాస్ రూ.500, పెన్షన్ రూ.4 వేలు, నిరుద్యోగ భృతి రూ.4 వేలు, ఆరోగ్య శ్రీ రూ.5 లక్షలకు పెంపు, పేదలకు ఇళ్ల నిర్మాణం కోసం ఇందిరమ్మ పథకస్థిళ్ల స్థలాలు ఇస్తామన్నారు.

కార్యక్రమంలో మైనార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎండీ కరీంపాషా, లక్ష్మీదేవిపల్లి ఉప సర్పంచ్ చింత నాగమణి, మాజీ ఎంపీటీసీ పూనెం శ్రీనివాస్, తాండ్ర నాగబాబు, ఉప సర్పంచ్ తాటి బాలకృష్ణ, వార్డు సభ్యులు తాటి విజయ్, దినేష్, నాగలక్ష్మి, పాపమ్మ, ఉప్పల హేమంత్, డి.సరిత, కవిత, మాధవి, చింతరమేష్, ఆయుబ్‌ఖాన్, వీరబాబు, లక్కినేని సాయి, చిమట నాగేశ్వరరావు, సతీష్, ఉదయ్‌కుమార్, ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతిరోజూ పారిశుద్ధ్య పనులు చేపట్టాలి



మాట్లాడుతున్న ఎంపీఓ సత్యనారాయణ

చుంచుపల్లి: గ్రామాల్లో ప్రతిరోజూ క్రమం తప్పకుండా పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని మండల పంచాయతీ అధికారి గుంటి సత్యనారాయణ ఆదేశించారు. శుక్రవారం విద్యానగర్ గ్రామపంచాయతీలో కార్యదర్శులు, పంచాయతీ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీఓ మాట్లాడుతూ.. నిత్యం గ్రామాలను పరిశుభ్రంగా ఉంచేందుకు పంచాయతీ సిబ్బంది, కార్యదర్శులు దృష్టి సారించాలని, ఎప్పటికప్పుడు బ్లీచింగ్, ఫాగింగ్ చర్యలు చేపట్టాలని సూచించారు. గ్రామాల్లో కొత్తగా నాటుతున్న మొక్కల విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని, అవి పెరిగే వరకు రక్షణ చర్యలు చేపట్టాలన్నారు. గృహలక్ష్మి వంటి ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందే విధంగా అవగాహన కల్పించాలన్నారు. ప్రస్తుతం నిర్వహిస్తున్న సర్వే అత్యంత పారదర్శకంగా చేపట్టాలని సూచించారు. గ్రామ పంచాయతీలోని రికార్డుల నిర్వహణ పక్కాగా ఉండాలని ఎప్పటికప్పుడు వివరాలను నమోదు చేయాలని ఆదేశించారు. సమావేశంలో కార్యదర్శి బాబూరావు, జూనియర్ అసిస్టెంట్ రవి, రామకృష్ణ, కిషోర్, అమర్ తదితరులు పాల్గొన్నారు.

నేడు హుండీ లెక్కింపు

కొత్తగూడెంటౌన్: కొత్తగూడెం పట్టణంలోని శ్రీ విజయవిఘ్నేశ్వర స్వామి (గణేష్ టెంపుల్) దేవస్థానంలో శనివారం హుండీ లెక్కింపు చేయనున్నట్లు ఆలయ ఈఓ కె. సులోచన శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. భక్తులు సమర్పించిన కానుకలను భక్తులందరీ సమక్షంలో ఉదయం 10 గంటలకు లెక్కించనున్నామని పేర్కొన్నారు.

రైళ్లను పునరుద్ధరించాలని ధర్నా

సింగరేణి(కొత్తగూడెం): భద్రాచలం రోడ్డు రైల్వేస్టేషన్ నడిచే నాలుగు రైళ్లను కొన్నాళ్ల క్రితం రద్దు చేయగా.. వెంటనే పునరుద్ధరించాలనే డిమాండ్‌తో శనివారం ధర్నా నిర్వహిస్తున్నట్లు సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా తెలిపారు. కొత్తగూడెం స్టేషన్ ఎదుట సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు ఆధ్వర్యాన ఈ ధర్నా జరుగుతుందని, అన్ని వర్గాల ప్రజలు హాజరుకావాలని కోరారు.

డబ్బులు ఇవ్వలేదని దాడి

పాల్వంచరూరల్: డబ్బులు అడిగితే ఇవ్వలేదని ఇనుపరాడ్డుతో యువకుడిపై దాడి చేసిన ఘటన శుక్రవారం చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. మండలంలోని నాగారం గ్రామానికి చెందిన ఐలపాక శ్రీకాంత్ గతనెల 27వ తేదీ రాత్రి ఇంటి ముందు కూర్చున్నాడు. అదే గ్రామానికి చెందిన ఐలపాక రాంబాబు డబ్బులు అడిగితే తన వద్ద లేవన్నాడు. దీంతో ఇద్దరి మధ్య వాగ్వాదం జరిగింది. దీంతో రాంబాబు ఇనుపరాడ్డు తీసుకుని శ్రీకాంత్‌పై దాడి చేశాడు. శ్రీకాంత్ తీవ్రంగా గాయపడ్డాడు. గమనించిన కుటుంబసభ్యులు వెంటనే హైదరాబాద్ ఆస్పత్రికి తరలించారు. శ్రీకాంత్ తల్లి పద్మ శుక్రవారం పోలీసులకు ఫిర్యాదు చేయగా రాంబాబుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ కార్తీక్ తెలిపారు.

సోదరుల మధ్య భూవివాదం

పాల్వంచరూరల్: సోదరుల మధ్య భూవివాదం కారణంగా పోలీసులు తమ్ముడిపై కేసు నమోదు చేశారు. పోలీసుల కథనం ప్రకారం.. దంతలబోరు గ్రామానికి చెందిన సోదరులు బెల్లం వెంకటేశ్వర్లు, బెల్లం చిన్నవెంకటేశ్వర్లు మధ్య తండ్రి పంపిణీ చేసిన భూమి విషయంలో కొంతకాలంగా వివాదం జరుగుతోంది. ఆగస్టు 31న తమ్ముడు చిన్నవెంకటేశ్వర్లు తనను చంపుతానని బెదిరించాడని అన్న శుక్రవారం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీంతో చిన్న వెంకటేశ్వర్లుపై పోలీసులు కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ కార్తీక్ తెలిపారు.

మార్కెట్‌లో వ్యక్తి మృతి

ఇల్లెందు: పట్టణంలోని కూరగాయల మార్కెట్ (నిర్మాణంలో ఉన్న మోడల్)లో ఓ వ్యక్తి మృతి చెంది ఉండటాన్ని గమనించిన పలువురు పోలీసులకు సమాచారం అందించారు. కాకతీయనగర్‌కు చెందిన వేణు (40) ఆంబజార్‌లో బంగారు నగల షాపులో పని చేస్తున్నాడు. మద్యానికి బానిసగా మారిన వేణు రెండు మూడు రోజులకు ఒకసారి ఇంటికి వచ్చేవాడు. మద్యం మత్తులో నిర్మాణంలో ఉన్న మోడల్ మార్కెట్ పైకి వెళ్లి అక్కడే మృతి చెందాడు. వేణుకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నట్లు ఏఎస్‌ఐ శ్రీనివాసరావు తెలిపారు. వేణు బావమరిది ప్రసాద్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

సీపీఎస్‌కు వ్యతిరేకంగా నిరసనలు



ఇల్లెందురూరల్: సుభాష్‌నగర్‌లో నిరసన తెలుపుతున్న ఉపాధ్యాయులు

టేకులపల్లి: సీపీఎస్ రద్దు చేయకపోతే ఉపాధ్యాయ, ఉద్యోగులకు తీరని శాపంగా మారుతుందని పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు డి.వెంకటేశ్వరరావు అన్నారు. ఈ మేరకు సీపీఎస్ అమలు చేసిన రోజైన సెప్టెంబర్ 1 పెన్షన్ విద్రోహ దినాన్ని పురస్కరించుకుని శుక్రవారం పీఆర్‌టీయూ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న శిక్షణ కార్యక్రమంలో నల్లబ్యాడ్జిలు ధరించి ఉపాధ్యాయులు నిరసన తెలియజేశారు. పాత పెన్షన్ విధానం అమలు, కొత్త పెన్షన్ విధానం రద్దు అయ్యేంత వరకు పోరాటం ఆగేది లేదని స్పష్టం చేశారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు టి.రవీందర్, మండల అధ్యక్షుడు జి.మోతీలాల్, జగన్ తదితరులు పాల్గొన్నారు. టీఎస్‌టీటీఎఫ్ ఆధ్వర్యంలో సీపీఎస్‌కు వ్యతిరేకంగా మండలంలోని ఉపాధ్యాయులు నల్లబ్యాడ్జిలు ధరించి నిరసన తెలియజేశారు.

జూలూరుపాడు: సీపీఎస్ పెన్షన్ విద్రోహ దినం సందర్భంగా శుక్రవారం పాపకొల్లు హైస్కూల్ ఉపాధ్యాయులు, ఉద్యోగులు నల్లబ్యాడ్జిలు ధరించి నిరసన తెలిపారు. సీపీఎస్‌ను రద్దు చేయాలని ఉపాధ్యాయులు, ఉద్యోగులు నల్లబ్యాడ్జిలు ధరించి మధ్యాహ్న భోజన విరామ సమయంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, ఉద్యోగులు మాట్లాడుతూ.. పాత పెన్షన్ విధానాన్ని వెంటనే కొనసాగించాలని ప్రభుత్వాన్ని కోరారు. జూలూరుపాడు ఎంఈఓ గుగులోత్ వెంకట్, ఉపాధ్యాయులు బి.బాబూలాల్, భూక్యా నాగేశ్వరరావు, ధరావత్ హనుమా, తిరుమల పాల్గొన్నారు.

ఇల్లెందురూరల్: సీపీఎస్ విధానాన్ని రద్దు చేసిన పెన్షన్ విధానం అమలు చేయాలని పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు డి.వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. మండలంలోని సుభాష్‌నగర ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులకు నిర్వహిస్తున్న ఉన్నతి శిక్షణ శిబిరానికి శుక్రవారం ఆయన హాజరై సీపీఎస్ విధానంపై నిరసన కార్యక్రమం నిర్వహించారు. మాట్లాడుతూ.. ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఎటువంటి ప్రయోజనం లేని, తీవ్ర నష్టాన్ని కలిగించే సీపీఎస్ విధానాన్ని ఇప్పటికే కొన్ని రాష్ట్రాలు రద్దు చేశాయని, తెలంగాణ రాష్ట్రంలోనూ ప్రభుత్వం స్పందించి రద్దు చేయాలని కోరారు. శిక్షణ శిబిరం పూర్తయ్యే వరకు ఉపాధ్యాయులందరూ నల్ల బ్యాడ్జిలు ధరించి సీపీఎస్ విధానంపై నిరసన తెలపాలని కోరారు. కార్యక్రమంలో రమేష్, మోతీలాల్, రవీందర్, వీరస్వామి, నాగేశ్వరరావు, సుబ్బారెడ్డి, రమణ, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

కొత్తగూడెంఅర్బన్: సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరుతూ పీఆర్‌టీయూ ఆధ్వర్యంలో శుక్రవారం జాయింట్ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. యూనియన్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు డి.వెంకటేశ్వరరావు, బి.రవి మాట్లాడుతూ.. ఉపాధ్యాయ, ఉద్యోగులకు తీవ్ర నష్టాన్ని కలిగిస్తున్న కంట్రిబ్యూషన్ పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. జిల్లాలోని 23 మండలాల్లో ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జిలతో విధులకు హాజరై నిరసన వ్యక్తం చేస్తున్నారని వివరించారు.



కొత్తగూడెంఅర్బన్: అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం



టేకులపల్లి: నిరసన తెలియజేస్తున్న ఉపాధ్యాయులు



జూలూరుపాడు: పాపకొల్లులో నిరసన తెలుపుతున్న ఉపాధ్యాయులు, ఉద్యోగులు

గ్రామాల్లో ఎమ్మెల్యే పర్యటన



చింతోనిచెలకలో పర్యటిస్తున్న ఎమ్మెల్యే హరిప్రియ

టేకులపల్లి: ఇల్లెందు ఎమ్మెల్యే బానోతు హరిప్రియ శుక్రవారం టేకులపల్లి మండలంలోని పలు గ్రామాల్లో విస్తృతంగా పర్యటించారు. శంభునిగూడెం, చంద్రుతండా, కొత్తతండా, బొమ్మనపల్లి, బిల్లుడుతండా, చింతోనిచెలక, సంపత్‌నగర్, లచ్చగూడెం, కిష్టారం, ఒడ్డుగూడెం, రాజారామ్‌తండా, రామచంద్రునిపేట, బోడు తదితర పంచాయతీల్లో బీఆర్‌ఎస్ పార్టీ మండల కమిటీ సభ్యులతో కలిసి స్థానికులను కలిశారు. తన హయాంలో గ్రామాల్లో జరిగిన అభివృద్ధిని వివరించారు. రాబోయే ఎన్నికల్లో మళ్లీ తనను ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బొమ్మెర్ల వరప్రసాద్, కంభంపాటి చంద్రశేఖర్, దళపతి శ్రీనివాస్‌రాజు, చీమల సత్యనారాయణ, బానోతు కిషన్, ఇస్లావత్ బాలు, కాలె ప్రసాద్, ఫూల్‌సింగ్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్టీ అభ్యర్థులతో నియామకాలు చేపట్టండి



మాట్లాడుతున్న మోకాళ్ల శ్రీనివాసరావు

ఇల్లెందురూరల్: త్వరలో చేపట్టబోయే టీఆర్‌టీ, డీఎస్సీలలో నియామకాలు, బదిలీలు, పదోన్నతుల విషయంలో నూరుశాతం ఎస్టీ ఆదివాసీ అభ్యర్థులతో నియామకాలు చేపట్టాలని టీఎస్ ఏటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మోకాళ్ల శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. సుభాష్‌నగర్‌లో శుక్రవారం ఏర్పాటైన సంఘం రాష్ట్ర కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏజెన్సీలో ఐటీడీఏ ద్వారా ప్రత్యేక డీఎస్సీ నిర్వహించాలని కోరారు. బదిలీలు, పదోన్నతులను కూడా ఏజెన్సీ, మైదాన ప్రాంతం వేర్వేరుగా నిర్వహించాలన్నారు. దీనికోసం రాష్ట్ర విద్యాశాఖ ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులతో సమావేశం నిర్వహించి నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. సమావేశంలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కబ్బాకుల రవి, ప్రచార కార్యదర్శి కుర్సం అంజయ్య, చాపల రమేష్‌బాబు, సిద్ధబోయిన బిక్షమయ్య, కొడెం కృష్ణయ్య, అరెం రవికుమార్, బిజ్జ సుదర్శన్, ఈసాల రాంబాబు, కల్తి భాస్కర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల హామీలు నెరవేర్చాలి



తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

జూలూరుపాడు: బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఎన్నికల హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం టీడీపీ ఆధ్వర్యంలో జూలూరుపాడు తహసీల్దార్ శారదకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పార్టీ వైరా నియోజకవర్గ నాయకుడు అరెం రామయ్య మాట్లాడుతూ... బీఆర్‌ఎస్ పార్టీ ఎన్నికలకు ముందు నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి నెలకు రూ.3,016 ఇస్తామన్న హామీని అమలు పరచలేదన్నారు. బయ్యారం ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. రాబోయే ఎన్నికల్లో బీఆర్‌ఎస్ పార్టీకి ఓటమి తప్పదన్నారు. ఈ కార్యక్రమంలో రోకటి నరసింహారావు (బాబు), చలమల గోవిందు, కోటం రాజు, తుమ్మలపల్లి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

మొక్కలే జీవకోటికి ప్రాణాధారం

సింగరేణి(కొత్తగూడెం): జీవకోటికి మొక్కలు ప్రాణాధారంగా నిలుస్తాయని మొక్కల వెంకటయ్య తెలిపారు. కొత్తగూడెంలోని రామవరంలో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మొక్కలతో స్వచ్ఛమైన గాలి అందడమే కాక ఔషధ మొక్కలతో అనేక లాభాలు ఉన్నాయని చెప్పారు. అనంతరం కౌన్సిలర్ మోరే రూప మాట్లాడగా ఆయుర్వేద వైద్యులు రామంజి శ్రీనివాస్‌తో పాటు మోరే రమేష్, ముస్తఫా, మల్లయ్య, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

కాంట్రాక్టు ఉద్యోగులను పర్మనెంట్ చేయాలి



కొత్తగూడెంఅర్బన్: నినాదాలు చేస్తున్న సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులు



ఇల్లెందు: కొమరారంలో ధర్నా చేస్తున్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు

కొత్తగూడెంఅర్బన్: విద్యాశాఖలో భాగమైన సమగ్ర శిక్ష అభియాన్ పథకంలో తెలంగాణ రాష్ట్రంలో 15 ఏళ్లుగా పని చేస్తున్న 25 వేల మంది కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, మినిమం టైం స్కేల్ అమలు చేయాలని కోరుతూ కొత్తగూడెంలో ఉద్యోగులు శుక్రవారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం కాంట్రాక్టు ఉద్యోగులందరికీ మినిమమ్ టైమ్ స్కేల్, మహిళా కాంట్రాక్టు ఉద్యోగులకు వేతనంతో కూడిన 180 రోజుల ప్రసూతి సెలవులు ఇవ్వాలన్నారు. గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని, విద్యాశాఖలో చేపట్టే ప్రభుత్వ ఉద్యోగ నియామకాలలో వెయిటేజ్ కల్పించాలన్నారు.

వైద్య ఆరోగ్యశాఖలో...

ఇల్లెందు: 23 ఏళ్లుగా పని చేస్తున్న ఎన్‌హెచ్‌ఎం ఔట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగులను తక్షణం పర్మనెంట్ చేయాలని వైద్య ఆరోగ్యశాఖలో పని చేస్తున్న ఉద్యోగులు డిమాండ్ చేశారు. శుక్రవారం ఇల్లెందులో విలేకరులతో మాట్లాడారు. ఏరియా ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు లక్ష్మి, సావిత్రి, పద్మ, మల్లమ్మ, శేషమ్మ, వెంకటేశ్వర్లు, సత్తిబాబు, ప్రశాంత్, మాధవి, సునిత, సింధు, అజ్మత్ కోరారు.

మహిళా సంఘాలను బలోపేతం చేద్దాం..



ప్రగతి నివేదికను వివరిస్తున్న సభ్యులు

ఇల్లెందురూరల్: మహిళా పొదుపు సంఘాలను మరింత బలోపేతం చేసేందుకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు ఊకే నాగమణి అన్నారు. మండల మహిళా సమాఖ్య సర్వసభ్య సమావేశం సెర్ప్ కార్యాలయ ఆవరణలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల సమాఖ్య వార్షిక లావాదేవీలు, ఆడిట్ వివరాలను సభలో వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పొదుపు స్వయం సహాయక సహకారం ద్వారా సంఘాలకు ఆర్థిక, సాంఘిక వికాసం కోసం పేదరిక నిర్మూలన కోసం పనిచేయడం మండల సమాఖ్య ముఖ్య ఉద్దేశ్యమన్నారు. సెర్ప్ ప్రాజెక్టు మేనేజర్ రంగారావు మాట్లాడుతూ.. బ్యాంకు లింకేజీ రుణాలు, స్త్రీనిధి రుణాలు, బ్యాంకు నుంచి వడ్డీ లేని రుణాల పథకం కింద ప్రభుత్వం దశల వారీగా మహిళా సంఘాలకు వడ్డీలు చెల్లిస్తున్నందున బ్యాంకు అప్పులు, స్త్రీనిధి అప్పులు బకాయి లేకుండా ప్రతినెల చెల్లించాలని సూచించారు. మహిళా సమాఖ్య అధ్యక్షురాలిగా నాగమణి, కార్యదర్శిగా వద్దె సౌజన్య, కోశాధికారిగా కుంజ సద్గుణ, ఉపాధ్యక్షురాలిగా కృష్ణవేణి, సహాయ కార్యదర్శిగా అరెం స్వాతిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఏపీఎంలు సుభాష్, దుర్గారావు, సీసీలు భూలక్ష్మి, నర్సింహారావు, రాంబాబు, రామ్మూర్తి, నాగేంద్ర, స్వర్ణలత, లాలయ్య, సంపత్, నందకుమారి తదితరులు పాల్గొన్నారు.

డిమాండ్లు పరిష్కరించండి



ఆర్‌ఎంఓకు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

కొత్తగూడెంఅర్బన్: కొత్తగూడెం ప్రభుత్వాస్పత్రిలో పనిచేస్తున్న స్వీపర్, పేషంట్ కేర్, వాచ్‌మెన్, వివిధ విభాగాల్లో ఉన్న కాంట్రాక్ట్ కార్మికుల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఆర్‌ఎంఓకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఏజే రమేష్ మాట్లాడుతూ..జీఓ నెంబర్ 60 ప్రకారం కాంట్రాక్ట్ కార్మికులకు రూ.15,600 జీతం ఇవ్వాల్సి ఉండగా కేవలం రూ.11,000 మాత్రమే చెల్లిస్తున్నారని, అలాగే పీఎఫ్, ఈఎస్ఐ లెక్కల్లో అవకతవకలను సరిచేయాలని, కాంట్రాక్ట్ కార్మికులను పర్మనెంట్ చేయాలని కోరారు. కాంట్రాక్ట్ కార్మికులకు మూడు నెలలకోసారి జీతాలు చెల్లిస్తున్నారని, పెండింగ్‌లో ఉన్న రెండేళ్ల వేతనాలు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో డి.వీరన్న, గంగ, నరసమ్మ, మల్లేశ్వరి, సుగుణ, మణెమ్మ, భాగ్య, రాము, రంజిత్, ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.